జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 232 విశాఖపట్నం | ఆదివారం 08 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00



విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహ గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451




# ఐటి సిటీగా మారుతున్న విశాఖ..!

విశాఖపట్టణం, జూలై 7, (ప్రజాపాలన ప్రతినిధి) :విశాఖకు మరో పేరు ఉక్కు నగరం. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో ఉన్న విశాఖకు ఉక్కు లాంటి గర్వాన్ని బీజేపీ ప్రభుత్వం కరిగించేస్తోంది. విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయాలని చూస్తోంది. ఆ ఆలోచన ఈ రోజుకు వాయిదా పడితే పడవచ్చు కానీ పూర్తిగా రద్దు చేసుకోవడం అనేది అసలు జరగదు అని ఢిల్లీ వర్గాల నుంచి వినవస్తున్న మాట. ఈ నేపధ్యంలో విశాఖ మీద జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విశాఖకు ఆయన స్టీల్ సిటీ నుంచి ఐటీ సిటీగా కొత్త రూపు ఇవ్వదలచుకున్నారు. జగన్ మొదటి నుంచి విశాఖ విషయంలోనే ఆసక్తిగా ఉన్నారు. అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన నగరంగా వైజాగ్ ఉంది. కొంచెం ఖర్చు పెట్టినా కూడా డాబునరి నగరంగా మారుతుంది అన్నది ఆయన ఆలోచన. అందుకే పరిపాలనా రాజధానిగా విశాఖను ఆయన ప్రకటించారు. అదే విధంగా ఇపుడు ఐటీ సిటీగా కూడా విశాఖను తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఐటీ పరంగా విశాఖ నెమ్మదిగా ఎదుగుతోంది. గతంలో హైదరాబాద్ ఐటీకి కేంద్రంగా ఉంటే విశాఖ రెండవ స్థానంలో ఉంది. ఇపుడు విభజన ఏపీలో కచ్చితంగా విశాఖే నంబర్ వన్ కావాలి కూడా. అందుకే జగన్ విశాఖలో ఐటీ వర్శిటీనే స్థాపించనున్నారు. హైదరాబాద్ రాజధానిని ఉపాధి కేంద్రంగా అంతా భావిస్తారు. విభజన వద్దు అనుకున్నది కూడా అందుకోసమే. ఇపుడు విభజన ఏపీకి అలాంటి నగరంగా విశాఖను తీర్చిదిద్దదామన్నది జగన్ అజెండాగా ఉంది. విశాఖకు ఉన్న పొటెన్షియాలిటీని దృష్టిలో ఉంచుకుని అటు ఐటీ పరంగా ఇటు టూరిజం పరంగా అభివృద్ధి చేస్తే ఉపాధి కల్పన సాధ్యపడుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చి అయినా విశాఖలో ఏర్పాటు చేయించాలన్నది

(మిగతా 2లో..)

## నిరుద్యోగ యువతకు బాసటగా వైఎస్సార్‌సీపీ: ఎంపీ విజయసాయిరెడ్డి



గుంటూరు,(ప్రజాపాలన ప్రతినిధి) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళా మొదటి రోజు విజయవంతంగా జరిగింది. జాబ్‌మేళాలో మొదటి రోజు 142 కంపెనీలు పాల్గొనగా.. 7,473 మందికి ఉద్యోగాలు ఇచ్చాయి. 1,562 మందిని షార్ట్ లిస్ట్ చేశాయి. 373 మందికి వెంటనే ఆఫర్ లెటర్ ఇచ్చారు. మిగిలిన వారికి మెయిల్, వాట్సప్ ద్వారా అపాయింట్‌మెంట్ ఆర్డర్ పంపనున్నారు. మొదటి రోజు జాబ్ మేళా అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'జాబ్ మేళా మొదటి రోజు విజయవంతంగా జరిగింది. నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్న సీఎం కల సాకారం కాబోతుంది. నిరుద్యోగ యువతకు బాసటగా వాళ్ల ఇళ్ళలో వెలుగు నింపుతున్నందుకు సంతోషంగా ఉంది. ఆదివారం కూడా జాబ్ మేళా కొనసాగుతోంది. ఇవాళ 31,000 మంది యువత జాబ్ మేళాకు హాజరయ్యారు. ఉద్యోగం రాని వాళ్లు నిరుత్సాహ పడవద్దు. ఉద్యోగం వచ్చే వరకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. జాబ్ మేళాలు కొనసాగుతాయి. జాబ్ మేళా విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు. పార్టీలో ఒక సెల్ ఏర్పాటు చేసి నిరుద్యోగులు జాబితా రూపొందించి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. పార్టీ కేంద్రకార్యాలయంలో సెల్ ఏర్పాటు చేస్తాం. ఉద్యోగాలు పొందిన వాళ్లు కుటుంబ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధి కృషి చెయ్యాలి' అని ఎంపీ విజయసాయిరెడ్డి కోరారు.

## మధుర, ఇండోర్ దుర్ఘటనలపై మోదీ దిగ్భ్రాంతి



న్యూఢిల్లీ,(ప్రజాపాలన ప్రతినిధి) ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలో జరిగిన ప్రమాదాల్లో దాదాపు 14 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పిఎంవో ఇచ్చిన ఓ ట్వీట్‌లో, ఉత్తరప్రదేశ్‌లోని మధురలో జరిగిన రోడ్డు ప్రమాదం హృదయ విదారకమని మోదీ తెలిపారు. ఈ ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయినవారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి మృతి పట్ల తాను తీవ్ర ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో అగ్ని ప్రమాదం జరగడం తీవ్ర విచారకరమని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తర ప్రదేశ్‌లోని మధురలో యమున ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వీరు హర్దోయిలో ఓ వివాహానికి హాజరై తిరిగి నోయిడా వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు, వేరొక వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ముగ్గురు మహిళలు,

(మిగతా 2లో..)

## 12న పోలవరానికి కేంద్ర జలసంఘం



అమరావతి: పోలవరం ప్రాజెక్టులో అత్యంత ముఖ్యమైన డయాఫ్రం వాల్ మరమ్మతు పనులను పరిశీలించేందుకు 12న కేంద్ర జలసంఘం, 17న డ్యాం డిజైన్ రివ్యూ ప్యానల్ (డీడీఆర్‌పీ) బృందాలు రానున్నాయి. రాష్ట్ర జల వనరుల శాఖ చేపట్టిన డయాఫ్రం వాల్ మరమ్మతు పనులు పూర్తి స్థాయిలో సమీక్షించేందుకు సీనియర్ అధికారి షరీఫ్ ఆధ్వర్యంలో జలసంఘం, ఏబీ పాండ్యా నేతృత్వంలో డీడీఆర్‌పీ బృందాలు రాష్ట్రానికి వస్తున్నాయి

## జిల్లాల పర్యటనకు వస్తున్న ప్రజా స్పందన అద్భుతం: చంద్రబాబు



అమరావతి,(ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారంటూ టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్ చేశారు. జిల్లాల పర్యటనకు వస్తున్న ప్రజా స్పందన అద్భుతం అంటూ చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు. "మూడు రోజుల నా జిల్లాల పర్యటన ఎంతో అద్భుతంగా సాగింది. 7 జిల్లాలలోని 21 నియోజకవర్గాల్లో లక్షల మందికి చేరువగా పర్యటన సాగింది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ బాదుడే బాదుడుపై ప్రజల అభిప్రాయాలు, అవేదన, ఆగ్రహం రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యతిరేకతను చాటాయి. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో ప్రజలు మార్పును కోరుకుంటున్న తీరు స్పష్టంగా కనిపించింది. తెలుగు తమ్ముళ్లలో కసి, ప్రజల్లో టీడీపీపై ఆసక్తి రానున్న మార్పును సూచిస్తున్నాయి. వాడవాడలా వెల్లువలా కదిలి, అర్ధరాత్రి సైతం ఎదురేగి స్వాగతం పలికిన కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు. ఒక్క మాటలో చెప్పాలి అంటే... ఈ టూర్ కు వచ్చిన ప్రజా స్పందన రాష్ట్రానికే ఒక సందేశం ఇచ్చింది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆంధ్ర-ఒడిశా తీరానికి తుపాను ముప్పు



న్యూఢిల్లీ: దక్షిణ అండమాన్ సముద్రం, దానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో భారత వాతావరణ శాఖ శనివారం ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించింది. అల్పపీడనం ఆదివారం సాయంత్రానికి బలపడి తుపానుగా మారుతుందని అధికారులు తెలిపారు. వచ్చే వారం నాటికి ఇది వాయవ్యంగా ముందుకు కదులుతూ ఉత్తర ఆంధ్రప్రదేశ్-ఒడిశా తీరంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉందని వివరించారు. ఒకవేళ ఇది తుపానుగా రూపాంతరం చెందితే దానికి 'ఆశాని' గా నామకరణం చేస్తారు.


పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆధ్వర్యంలో
రెండు రాష్ట్రాల్లోని రాజకీయ,అనుబంధ సంఘాలకు ప్రెసిడెంట్,సెక్రటరీలుగా
నామినేట్ కాబడిన నాయకులతో మరియు అంబేడ్కర్ టీవీ ఛానల్ కంటెంట్ ఓనర్స్‌తో
రౌండ్ టేబుల్ సమావేశం
తేది : 8-05-2022
వేదిక : తాడికొండ రాములు,పాన్ షాప్ యజమానుల సంక్షేమ సంఘం కళ్యాణ మండపం(చాంద్ కళ్యాణ మండపం) రైల్వే స్టేషన్ ఈస్ట్ సమీపంలో ఫ్రూట్ మార్కెట్ విజయవాడ
సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు
అంశం : మానిఫేస్టోపై చర్చ
ముఖ్య అతిథులు
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్ (PARS)
శ్రీమతి గూడూరు సీతామహాలక్ష్మీ బహుజన్
ఏపీ స్టేట్ ఇంచార్జ్,CWC మెంబర్ (PARS )
ఆహ్వానించు వారు
నమ్మిఅప్పారావు యాదవ్
ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ (PARS)
మొ.నెం.9440137451
కాలింగ వీర్రాజు, విజయవాడ పశ్చిమనియోజక వర్గం ప్రెసిడెంట్ (PARS) మొ.నెం.9989856090
భాజీ, విజయవాడ సెంట్రల్ ప్రెసిడెంట్ (PARS) మొ.నెం.7989433560
శివకిరణ్, విజయవాడ తూర్పునియోజకవర్గం ప్రెసిడెంట్ (PARS) మొ.నె.9396461396


# జమ్మూలో ఉగ్రవాదుల ఏరివేత..

## నాలుగు నెలల్లో 64 మందిని మట్టుబెట్టిన సైన్యం



శ్రీనగర్ : జమ్మూకశ్మీర్‌లో ముష్కరులను సైన్యం ఏరివేస్తున్నది. స్పష్టమైన నిఘా, సమాచారంతో ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసుల సంయుక్త బృందం ఉగ్రవాదులను మట్టుబెడుతున్నది. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో భద్రతా బలగాలు 64 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో 14 ఎన్‌కౌంటర్లు జరగ్గా.. ఇందులో 23 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఆయా ఘటనల్లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందారు. హతమైన 39 మంది ఉగ్రవాదులకు పాక్ ఐఎస్ఐ మద్దతున్న లష్కరే తోయిబా సంస్థతో సంబంధం ఉన్నది.

భద్రతా బలగాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్‌లో జరిగిన 14 ఎన్‌కౌంటర్లు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ జమ్మూ కాశ్మీర్ పర్యటనకు ముందు జమ్మూ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. జనవరి నుంచి ఏప్రిల్ వరకు కాశ్మీర్ డివిజన్‌లో 62 మంది ఉగ్రవాదులు, జమ్మూలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. హతమైన 64 మంది ఉగ్రవాదుల్లో 17 మంది ఉగ్రవాదులు స్థానికేతరులు. మిగిలిన 47 మంది ఉగ్రవాదులు స్థానికులు. ఇందులో 39 మంది 'లష్కరే తోయిబా' ఉగ్రవాదులు, 17 మంది జైషే మహ్మద్ ఉగ్రవాదులు, ఆరుగురు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు, ఇద్దరు అల్ బదర్ గ్రూప్ ఉగ్రవాదులు ఉన్నారు. అవంతిపొరా సహా పుల్వామాలో 9 ఎన్‌కౌంటర్‌లు, షోపియాన్‌లో 8 ఎన్‌కౌంటర్‌లు, శ్రీనగర్‌లో 7 ఎన్‌కౌంటర్‌లు, కుల్గామ్‌లో ఆరు ఎన్‌కౌంటర్లు, బుద్గామ్, అనంత్‌నాగ్, కుప్వారాలో రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. గందర్‌బల్, బారాముల్లా, జమ్మూలో ఒక్కో ఎన్‌కౌంటర్ నమోదైంది. జనవరి 2022లో 12 ఎన్‌కౌంటర్‌లు జరిగాయి.

# మన్యం వీరుడు అల్లూరు స్ఫూర్తితో దేశ భక్తి వితా పోరాటం చేయాలి




రాజమహేంద్రవరం రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఐదు బళ్ళు మార్కెట్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహము వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజమహేంద్రవరం నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కావ్రేడ్ కే జోజి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నగర నాయకులు కోరాడ అప్పారావు అధ్యక్షత జరిగిన సభలో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ వి రమణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి తెలుగు నేల అందించిన సాహసులు అగ్రగణ్యుడు మన అల్లూరి సీతారామరాజు అన్నారు. మైదాన ప్రాంతం నుంచి వెళ్లి మన్యం వాసుల ఆవేశాన్ని జాతీయ ఉద్యమము వైపు మళ్లించిన విప్లవ కారుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. బ్రిటిష్ వలస పాలన నుంచి భారతీయులకు విముక్తి చేయడమే అల్లూరి సీతారామరాజు ఆయన ఆధ్వర్యంలో తాగిన రంప గాధ తెలుగు వారి మనో పలకలమీద చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు. భారత ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణాలను ఫలముగా పెట్టిరూ 1897 జూలై 4 విశాఖ జిల్లా %జూఖుఅనత్ఘుఅస్త్రఆ% అనే గ్రామంలో జన్మించారు రామరాజుకి వచ్చేనాటికి రాజమండ్రి చేరుకున్నారు. వందేమాతర ఉద్యమం ప్రభావం తో 1906 బి పి ఎన్ చంద్ర పాల్ రాజమహేంద్రవరం చిలకమర్తి లక్ష్మీ నరసింహం, మటఊరు కృష్ణారావు, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు వంటివార ఉపన్యాసాలకు ఆకర్షితులై బ్రిటిష్ వలస పాలనను అంతమొందించాలని జులై 24 1917 రామరాజు కేడి పేట లో చిటికెల భాస్కరుడు అనే చిన్న కావాందు నీ ఆశ్రయించి ఆనాటికే అనే గిరిజనుడు నాయకత్వంలో ఒక పితూరు సాగింది, అంతకుముందు పది సార్లు బ్రిటిష్ వారిపై తిరుగుబాట్లు జరిగాయి. ఆ సమయంలో గిరిజనుల స్వతంత్ర కాంక్ష బ్రిటిష్ వారిపై ఆగ్రహం రామరాజు ఉద్యమంగా మలుచుకుని 1922 ఆగస్టు 22న విప్లవ ఆరంభ సూచికగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పేద తొలి బాణం వేశారు అన్నారు. గాము గంటందొర, మల్లు దొర పడాలు , ఏరేసు, అగ్గిరాజు మొదలగు యోధులతో కలసి అరవై రెండు సార్లు బ్రిటిష్ సాయుధ బలగాలు తలపడ్డారు. 1 9 2 4 సీతారామరాజు మరణించడం తరువాత రెండు నెలలకు గంటందొర మరణంతో ఉద్యమం అధికారికంగా ఆగింది అన్నారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి 276 బండి పై కేసులు పెట్టి శిక్ష వేశారు అన్నారు. 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత మన పాలకులు బ్రిటిషువారి విధానాలే అవలంబించడం ఆదివాసిలా పై జరుగుతున్న దోపిడి,అన్యాయాలకు వ్యతిరేకంగా అనేక సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకత్వాన నక్సల్బరి, తేబాకా, శ్రీకాకుళం పోరాటాలు ఉధృతంగా సాగాయి ఈ పోరాటాల ఫలితంగ1/ 70 యాక్ట్ అమల్లోకి వచ్చింది అన్నారు.అలాగే 2006లో అటవీ హక్కుల చట్టాన్ని సాధించుకున్నారు ఈ పోరాటంలో అనేకమంది విప్లవకారులు మరణించారు అన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ నేటికీ గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ అటవీ హక్కుల చట్టాన్ని 2018 అంటే అటవీ ప్రాంతాల్లో ఖనిజ సంపద, భూములను, ఆదివాసీలు ఎంత వ్యతిరేకించినా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. గిరిజనులు భూమి హక్కు ను కోల్పోతున్నారు అన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. అల్లూరి శృతి తో మరో దేశభక్తి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో. కోరాడ అప్పారావు, నందమూరి దుర్గారావు, వాసంశెట్టి భద్రం, వి సత్యనారాయణ, ఓ వెంకటేష్, ఎన్ వి ఈశ్వర్ రావు,షరీఫ్, భాష, బాబురావు, వెంకటేశ్వరరావు,గాంధీ, రాజ్ కుమార్, ఎన్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## గాలి, దుమ్ములకు ఇళ్ళు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని తెదేపా నాయకులు డిమాండ్



నందిగామ మే 7 ప్రజాపాలన ప్రతినిధి:శుక్రవారం కు రిసిన అకాల వర్షానికి కొన్నిచోట్ల ఇళ్ళు పాక్షికంగా దె బ్బతిన్నాయి దీనిలో భాగంగా పట్టణ పరిధిలోని 19 వ వార్డు లో గల హనుమంతు పాలెం గ్రామంలో గత శుక్రవారం సాయంత్రం ఒకసారి గా వీచిన గాలి దు మ్ము లకు కొన్ని ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయితే మరి కొన్ని ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి అధికారు లు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలనితెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు యేచూరి రామ కృష్ణ ఆ ధ్వర్యంలో పార్టీ నాయకులు డిమాండ్ చేశా రునష్టపోయిన చిరుమామిళ్ళ శ్రీనివాసరావు,బొజ్జా శ్రీనివాసరావు, మంద ఏసోబు తదితర నివాసాలను వారు పరిశీలించారుఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి కు టుంబానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందిం చాలని డిమాండ్ చేశారుగత రాత్రి విపత్తు ద్వారా జరిగినా నష్టాన్ని పరిశీలించేందుకు నేటి వరకు ఎటు వంటి అధికారులు రాకపోవడంపై వారు ఆగ్రహం వ్య క్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి తగు నష్టపరిహారం బాధితులకు అందించాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో తెదేపా గ్రా మ పార్టీ అధ్యక్షులు ఎంద్రపల్లి వెంకటేశ్వర రావు,సీ నియర్ నాయకులు యంద్రపల్లి శ్రీనివాస రావు,కొం డూ రి వెంకట రావు,మన బోతుల శ్రీరామ్,కాజా, కృ ష్ణ,ఘంటా సాంబశివరావు, గాడి పర్తి రామకృష్ణ,మం ద గడ్డియ్య,బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగార్లపాడు రోడ్డు మరమ్మత్తులకై నిరసనధీక్ష చేపడతాం

**డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్.**



నరసరావుపేట.మే 7 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు ప్రధాన రహదారి మరమ్మత్తులకై కుల,మత,రాజకీయాలకు అతీతంగా నిరసన ధీక్ష చేపడుతున్నట్లు దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ రావిపాడు నుండి నల్లగార్లపాడు వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి ప్రజలు కనీసం కాలినడకన కూడా వెళ్ళలేని పరిస్థితిలో ఉందని రహదారిని మరమ్మత్తులు చేయించాలని ఇప్పటికే స్థానిక నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని కలసికోరామని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ని కలసి స్పందనలో ఇప్పటికే రెండుసార్లు ఫిర్యాదు చేసినా స్వయంగా వచ్చి రోడ్డును పరిశీలించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తామని తెలిపినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికే గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో,గ్రామస్తులతో రోడ్డు సమస్యపై చర్చించామని గ్రామస్తులందరి మద్దతుతో ఈ నెల 10వ తేదీ నుండి నల్లగార్లపాడు గ్రామంలో నిరసన ధీక్ష చేపడుతున్నామని ఈ ధీక్షకు అన్ని రాజకీయపార్టీల మద్దతుకోరతామని అనంతరం భవిష్య ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని రమేష్ కుమార్ తెలిపారులి

## రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




పల్నాడు జిల్లా.నరసరావుపేట.మే 7 (ప్రజాపాలన ప్రతినిధి) : రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ పల్నాడు జిల్లా కలెక్టర్ మరియూ చైర్మన్ జిల్లా రహదారి భద్రతా కమిటీ శివశంకర్ లోతేటి గారిని మర్యాద పూర్వకంగా కలసి వారిని శాలువా తో సత్కరించటం జరిగింది అని ఆ సంస్థ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో నూతనముగా మన నరసరావుపేట పార్లమెంట్ కేంద్రాన్ని "పల్నాడు జిల్లా కేంద్రం" గా ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మా యన్. జి. ఓ తరుపున ధన్యవాదాలు అని, మరి నూతన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కి స్వాగతం అని తెలిపారు. ముఖ్యంగా కలెక్టర్ రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అని తెలిపారు అని, దీనిపై యన్. జి. ఓ సంస్థ దృష్టి పెట్టాలి అని తెలిపారు అని అన్నారు. భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వారి సడక్ సురక్ష-జీవన్ రక్షా అనే నినాదంతో కూడిన థింక్ రోడ్డు సేఫ్టీ పోస్టర్ ని కలెక్టర్ చేతులు మీదుగా ప్రారంభించడముజరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, మైథిలి తేజ, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో బైక్ చోరీ




పొన్నూరు మే 07(ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో కనక దుర్గ బార్ అండ్ రెస్టారెంట్ ముందు శనివారం ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. ద్విచక్ర వాహనదారు డు కనకదుర్గ బారు లో పనిచేసే వ్యక్తి కావటం వలన ద్విచక్రవాహనాన్ని బయట నిలిపి తన పనులు తాను చేసుకుంటూ ఉండగా వాహనాన్ని చోరీ ముఠా దొంగిలించారు. ఇది గమనించిన వాహనదారుడు సదరు కనక దుర్గ బార్ లోని సిసి కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తి చోరీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదాతల సేవలు చిరస్మరణీయం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని, దాతల సహకారం నిరుపమానమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, జింఖానా గ్రౌండ్, వాంబే కాలనీ మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమాలలో కమిటీ సభ్యులు గద్దల ధనలక్ష్మి చేతులమీదుగా అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం కాలంగా కొన్ని వేలమందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దాత పరిమికాయల నిర్వాన్ కృష్ణ సహకారంతో పేదలకు అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు,దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్,పరిశే శ్రీనివాసరావు, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్వెంట కెమికల్స్ ను తనిఖీ చేసిన ఆర్ డి ఓ రవీంద్ర



నందిగామ మే 7 ప్రజా పాలన ప్రతినిధి: కీసర గ్రా మములో ఉన్న ఇన్వెంట ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ని స్థానిక ఆర్డీఓ రవీంద్ర తనిఖీచేయడం జరిగింది. అక్కడ పొల్యూషన్ లెవెల్ ను తనిఖీ చే యడం జరిగింది. సదరు పొల్యూషన్ కారణంగా నేష నల్ హైవే మీద ఆక్సిడెంట్స్ గురించి అడగటం జరి గింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఫ్యాక్టరీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు దొంగతనాల్లో సుమారు నాలుగు లక్షల విలువైన బంగారపు వస్తువులు స్వాధీనం



బాపట్లప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల రూరల్ పీఎస్ పరిధిలో జరిగిన పలు దొంగతనాల కేసులకు సంబంధించిన వివరాలను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విలేకరులకు వివరించారు.శనివారం మీడియా సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట్ల రూరల్ పరిధిలో జరిగిన పలు దొంగతనాల్లో సుమారు నాలుగు లక్షల విలువైన బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, దొంగతనం చేసిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు.ఈ కేసును త్వరితగతినఛేదించిన డి.యెస్ .పి.శ్రీనివాసరావు, రూరల్ సి.ఐ శ్రీనివాసరెడ్డి, యెస్.ఐ లు వెంకటప్రసాద్, రాజశేఖర్, వెదుళ్లపల్లి యెస్.ఐ. జనార్ధన్ లను అభినందించారు.

## వైఎస్సార్సీపీ మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి



గుంటూరు. వే 7 (ప్రజాపాలన ప్రతినిధి):మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు, నవరత్నాల రూపశిల్పి, ప్రజల మనిషి జగన్ వెూహన్ రెడ్డి ఆదేశానుసారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ వేళా ప్రారంభోత్సవం కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డైక్మన్ హాల్ లో జరిగిన సమావేశంలో.... రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మెరుగా నాగార్జున , రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ , చైర్మన్ కత్తెర క్రిస్టినా , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ రావు , ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి , ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు , ఇతర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315


మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 08, మే 2022

## లెక్కలు తేల్చడం ఇలాగా?!

కరోనా మహమ్మారి చాలా గుణపాఠాలు నేర్పింది. ఊహకందని సంప్రదాయాలు తీసుకొచ్చింది. కానీ దాని కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థతో మన దేశానికి లడాయి ఏర్పడుతుందని మాత్రం ఎవరూ ఊహించలేదు. తాజాగా కరోనా మరణాలపై ఆ సంస్థ విడుదల చేసిన గణాంకాలు పెద్ద దుమారం సృష్టిస్తున్నాయి. అధికారిక గణాంకాలను అది బేఖాతరు చేసిందనీ, అశాస్త్రీయమైన లెక్కలతో అభాసుపాలు చేస్తోందనీ కేంద్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థకు దేశా లతో వివాదాలు కొత్తగాదు. కరోనా విషయంలో అది చైనాతో ఒకటికి నాలుగుసార్లు తగువుపడింది. కరోనా పుట్టుకపై ఆరా తీసేందుకు సంస్థ పంపిన శాస్త్రవేత్తలకు తగిన సహకారం ఇవ్వకుండా చైనా ముప్పుతిప్పలు పెట్టింది. చివరికది చైనాకు అనుకూలమైన వైఖరి తీసుకునేసరికి అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరుచుకుపడ్డారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనాకు లొంగి పోయిందని ఆరోపిం చారు. కానీ భారత్ నుంచి దానికి అక్షింతలు పడటమే కొత్త విషయం. ఏమాటకామాటే చెప్పు కోవాలి. కరోనా మరణాల విషయంలోనైనా, అసలు ఆ వ్యాధి గ్రస్తుల గణాంకాల విషయంలోనైనా మన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు విడుదల చేసిన లెక్కలను జనం అపనమ్మకంగానే చూశారు. మంచం పడుతున్నవారు ఉన్నకొద్దీ పెరుగుతుండగా... ప్రభుత్వ గణాంకాలకు వాటితో పొంతన లేకపోవడంతో సంశయం రావడం సహజమే. మరణాల సంగతీ అంతే. పిడిరాయిలా కనబడిన వారు సైతం ఏదో నలతగా ఉన్నదని ఆసుపత్రికి వెళ్లి, మళ్లీ తిరిగి రాని సందర్భాలు ఎన్నెన్నో! ఇక ప్రజారోగ్య మౌలిక సదుపాయాల సంగతి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. నిజమే... వదంతులు నమ్మి, చుట్టూ జరుగుతున్నది చూసి ప్రజానీకం కలవరపడటం, ఉన్న దాన్ని పదింతలుగా ఊహించుకుని భయాందోళనలకు లోనవడం సహజమే. అయితే ఆరోగ్య సంస్థ నివేదిక ఆ బాపతు కాదు. అందుకోసం ఏర్పాటైన కమిటీలో జనాభా లెక్కల నిపుణులున్నారు, ప్రజారోగ్య నిపుణులున్నారు, డేటా సైంటిస్టులున్నారు, గణాంక శాస్త్రవేత్తలున్నారు. ఈ కమిటీ ప్రభుత్వాల డేటానూ, స్థానికంగా సేకరించే ఇంటింటి సర్వేల్లో లెక్క తేలిన మరణాలనూ, గత సంవత్సరాల్లో ఇదే కాలంలో జరిగిన మరణాలనూ పరిగణనలోకి తీసుకుంది. కరోనా లేకపోయినా వేరే ప్రాణాంతక వ్యాధులుండి, కరోనా రోగులవల్ల ఆసుపత్రులు కిక్కిరిసి ఉన్న కారణంగా వైద్య సదుపాయాలు దొరక్క మరణించినవారి లెక్కలను ఈ మదింపు క్రమంలో వేరు చేసింది. ప్రభు త్వాల నివేదికలపై గల అనుమానాలేమిటో చెప్పింది. జవాబులు తెప్పించుకుంది. చివరన నివేదిక రూపొందించి ప్రభుత్వాల స్పందనేమిటో తెలుసుకుంది. పలుమార్లు చర్చించింది. నిజానికి మొన్న ఫిబ్రవరిలో ఈ నివేదికను బహిరంగపరచవలసి ఉంది. ఈ విషయంలో కమిటీ నిపుణులు అసహనం వ్యక్తం చేసి, తామే నివేదిక వెల్లడిస్తామని హెచ్చరించారు కూడా. ఆరోగ్య సంస్థ కేవలం మన దేశాన్ని మాత్రమే తప్పుబట్టలేదు. అమెరికా నుంచి ఇజ్రాయెల్ వరకూ... రష్యా మొదలుకొని దక్షిణాఫ్రికా, పెరూ, ఈజిప్టు వరకూ చాలా దేశాలు ఆ జాబితాలో ఉన్నాయి. మనతో పోలిస్తే పకడ్బందీ ఆన్‌లైన్ వ్యవస్థ ఉన్న అమెరికా సైతం 9,32,795 మరణాలను కప్పిపుచ్చాలని చూస్తే రష్యా 10,02,548 మరణాలను, బ్రెజిల్ 6,81,219 మరణాలను కప్పి పుచ్చాయని ఆ సంస్థ అభియోగం. అయితే అందరికన్నా అత్యధికంగా కరోనా మరణాలను మరుగు పరిచే ప్రయత్నం చేసిన దేశం మనదేనని ఆ నివేదిక అంటున్నది. మన దేశంలో 47,29,548 కరోనా వాతబడి మరణించారని ఆ నివేదిక నిర్ధారించింది. కేంద్ర గణాంకాల ప్రకారం 2020 జనవరి 1 నుంచి డిసెంబర్ 2021 వరకూ కరోనాకు బలైన పౌరుల సంఖ్య 4,81,000. కానీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏకంగా దీనికి పదిరెట్లు ఎక్కువ చెబుతోంది. మన పౌర నమోదు పట్టిక డేటా ఈమధ్యే విడుదలైంది. దాని ప్రకారం 2020లో దేశ వ్యాప్తంగా 81 లక్షలమంది పౌరులు మరణించారు. ఈ సంఖ్య అంతక్రితం సంవత్సరంతో పోలిస్తే 6 శాతం అధికం. అయితే ఈ అదనపు మరణాలన్నీ కరోనా మరణాలుగా పరిగణించడం సరికాదన్నది అధికారుల వాదన. నిజమే కావొచ్చు. కానీ జనాభా లెక్కల్లో... ఓటర్ల జాబితాల్లో, ఆధార్ కార్డుల్లో నమోదైన పౌరులు కరోనా వల్ల మృత్యువాత బడితే వాటికి లెక్కాపత్రం లేకుండా చేయవచ్చునుకోవడం తెలివితక్కువతనం. జనన మరణాల నమోదు పట్టిక నిర్వహణ సక్రమంగా లేదన్న విమర్శలు మొదటినుంచీ ఉన్నాయి. గ్రామసీమల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నదని నిపుణులంటారు. రాబోయే జనాభా లెక్కల సేకరణలోనైనా జనవరి 2020 తర్వాత కుటుంబంలో ఎవరైనా మరణించారా అన్న ప్రశ్న చేరిస్తే, కారణాలేమిటో ఆరా తీస్తే మెరుగైన డేటా రూపొందుతుంది. అంతేతప్ప ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఉద్దేశాలు అంటగట్టడమో, దాని నివేదిక ఆధారంగా ఎద్దేవా చేస్తున్నవారిని దేశ వ్యతిరేకులుగా ముద్రవేయడమో సరికాదు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశాన్ని భ్రష్టుపట్టించడంతో సమానం చేయడంలోని అహేతుకత సంగతలా ఉంచి, అసలు ఆ సంస్థ నిపుణుల కమిటీ వ్యక్తం చేసిన సందేహాలకు మన అధికారులు, నిపుణులు సంతృప్తికరంగా ఎందుకు జవాబులివ్వలేకపోయారో చెప్పాలి. ఆరోగ్య సంస్థ అనుసరించిన పరిశోధనా పద్ధతి లేదా ప్రక్రియ అశాస్త్రీయమైతే అదేమిటో సోదాహరణంగా వివరించాలి. అప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థే పలచనవుతుంది. సైన్సును సైన్సుతోనే ఎదుర్కొనాలి తప్ప ఎదురుదాడికి దిగడం భావ్యం కాదు.

# మోదీ భారతంలో ఓ ధిక్కార స్వరం!




'మృతుడు పునరుజ్జీవితుడు అవుతాడా? లేదు, మనకు ఆ ఆశ లేదు. అయినా మహాత్ముడు ఏదో ఒక మహత్యంతో మళ్లీ ప్రాణాలతో లేచివస్తారని ఆశపడ్డాం. ఎందుకంటే ఆయనకు సంబంధించినంతవరకు మహాద్భుతాలు సాధ్యమవుతాయని విశ్వసించేందుకు అవకాశముంది' 1948 ఫిబ్రవరి 1న ఇరవై ఏళ్ల భారతీయ తరుణి ఒకరు తన తల్లికి రాసిన లేఖలోని మాటలవి. ఆ యువతి అమెరికాలోని వెల్లస్లీ కళాశాల నుంచి పట్టభద్రురాలయి కొద్ది రోజుల క్రితమే ఢిల్లీకి తిరిగి వచ్చింది. ఆమె తల్లి మాస్కోలో ఉన్నారు. సోవియట్ యూనియన్‌కు భారత రాయబారిగా సేవలందిస్తున్నారు. జనవరి 30 సాయంత్రం గాంధీజీ ఒక దుర్మార్గుడి తుపాకీ గుండ్లకు బలయ్యారన్న విషయం విన్న వెన్వెంటనే ఆ యువ విద్యావతి బిర్లా హౌస్‌కు వెళ్లారు. బాపు శరీరం రక్తమయమై ఉండడం ఆమెను ఎంతగానో కలచివేసింది. బరువెక్కిన హృదయంతో రెండు రోజుల అనంతరం తల్లికి రాసిన ఉత్తరంలో ఆమె ఇంకా ఈ విధంగా పేర్కొంది: 'బాపూజీని కాల్చివేశారన్న బాధ నిరంతరం వెన్నాడుతోంది. ఆ విషాద, భయానక ఘటనను ఎలా మరచిపోవాలో తెలియడం లేదు. హంతకుడిని పట్టుకున్నారు.అయితే ఈ దురంతంతో ప్రమేయమున్న ఇతరులు ఉండి వుంటారు. దేశాన్ని ఆవహించిన ఈ ఉన్మాదం ఏమిటో?! బాపు వెళ్లిపోయారు. ఇప్పుడు దాన్ని నియంత్రించడమెలాగో?' అయితే ఆమె సంశయాత్మ ఒక సంకల్పానికి వచ్చింది. 'తన మరణం పట్ల మనం ఆవేదన చెందాలని బాపు కోరుకునే వారు కాదు. తన శరీరం ఉండడం, లేకపోవడం అనేదానికి మనం అంతగా ప్రాధాన్యమివ్వకూడదని ఆయన భావించేవారు. శోకంలో మునిగిపోవడానికి బదులు ఆయన జీవించిన విధానానికి, ఆయన బోధించిన విషయాలకు మనం ప్రాధాన్యమివ్వాలి. మనతో సుదీర్ఘకాలం ఉన్న ఆయన మనలను పూర్తిగా వదిలి వెళ్లలేరు'.ఆధునిక భారతీయ సాహిత్య పాఠకులు, నవీన భారత చరిత్ర విద్యార్థులు ఈ లేఖా రచయిత్రి, ఆమె తల్లిని గుర్తుపట్టే వుంటారు. ప్రశస్త నవలా స్రష్టగా సువిఖ్యాతురాలు కానున్న నయనతారా సెహగల్ (గతంలో పండిట్) ఆ లేఖా రచయిత్రిబీ భారత జాతీయోద్యమ ధీర, బ్రిటిష్ రాజ్ జైళ్లలో గణనీయమైన కాలం మగ్గి, స్వాతంత్ర్యానంతరం మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో తన దేశానికి విలక్షణ రీతిలో ప్రాతినిధ్యం వహించిన దౌత్య ప్రజ్ఞా ధురీణ విజయలక్ష్మీ పండిట్ (గతంలో నెహ్రూ) నయనతార లేఖకు మొదటి పాఠకురాలు.నేను డెహ్రాడూన్‌లో పెరిగాను. ప్రజా జీవితం నుంచి నిష్క్రమించిన అనంతరం విజయలక్ష్మీ పండిట్ కూడా ఇదే పట్టణంలో స్థిరపడ్డారు. అయితే నేనెప్పుడూ ఆమెను ఆ పట్టణంలో చూడలేదు. మా నివాస ప్రాంతాలు పూర్తిగా భిన్నమైనవి. మా తల్లిదండ్రులు నివశిస్తున్న ప్రదేశం, విజయలక్ష్మీ పండిట్ గృహం ఉన్న ప్రదేశం డూన్ లోయలో ఈ కొసన, ఆ కొసన ఉన్నాయి. 1977 మార్చిలో, నేను విద్యార్థిగా ఉన్న ఢిల్లీ విశ్వద్యాలయంలో జరిగిన ఒక రాజకీయ సమావేశంలో విజయలక్ష్మీ పండిట్ ఉపన్యాసాన్ని విన్నాను. అప్పుడే ఎమర్జెన్సీని ఎత్తివేశారు.1984లో మా తల్లిదండ్రులు డెహ్రాడూన్ నుంచి వెళ్లిపోయారు. ఎనిమిది సంవత్సరాల అనంతరం నేను ఒక వ్యక్తిగత పనిమీద ఢిల్లీ నుంచి డెహ్రాడూన్‌కు వెళ్ళాను. నా వెంట లవ్‌రాజ్‌కుమార్ (మన దేశ పెట్రో కెమికల్ పరిశ్రమాభివృద్ధిలో కీలక పాత్ర వహించిన టెక్నోక్రాట్) కూడా ఉన్నారు. దారి మధ్యలో రూర్కీలో కాఫీ తాగడానికై పొలారిస్ అనే హొటల్‌కు వెళ్లాం. అక్కడ తన తొలి అరవైలలో ఉన్న ఒక మనోహర రూపసిని చూశాను. అవును, ఆమె నయనతార సెహగల్. లవ్రాజ్, నయనతార ఇరువురూ బొంబాయిలో నివశించినప్పుడు పరస్పర పరిచితులు.రూర్కీ హొటల్లో లవ్‌రాజ్ ఆమెకు నన్ను పరిచయం చేశాడు. డెహ్రాడూన్‌లో స్థిరపడ్డ నయనతార న్యూఢిల్లీ వెళుతూ మాకు మల్లేనే పొలారిస్ వద్ద ఆగారు. నవలలతో పాటు కొన్ని ముఖ్యమైన కాల్పనికేతర రచనలు కూడా నయనతార మేధో కృషిలో భాగంగా ఉన్నాయి. కులీన వర్గ జాతీయవాదుల కుటుంబంలో పుట్టి పెరిగిన నాటి రమణీయ జ్ఞాపకాల ఆత్మ చరిత్ర 'ప్రిజన్ అండ్ చాకొలెట్' వాటిలో ఒకటి. మరొకటి తన రెండో భర్త ఇఎన్ మంగత్‌రాయితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల సంపుటి. ఇంకొకటి ఇందిరాగాంధీ రాజకీయ శైలిపై నిశిత అధ్యయనం. ఈ మూడో పుస్తకం నా సొంత పరిశోధనల్లో బాగా ఉపయోగపడింది. రచయిత్రిగా నయనతారను నేను అభిమానిస్తాను. సమున్నత మానవిగా నయనతారను నేను గౌరవిస్తాను. రూర్కీ హొటల్లో మా మధ్య పెద్దగా మాటా మంతీ జరగలేదు. తదనంతర సంవత్సరాలలో ఆమె నాకు బాగా సుపరిచితురాలు అయ్యారు. సాహిత్య సమావేశాల్లో కలుసుకుంటూ ఉండేవాళ్లం. డెహ్రాడూన్ వెళ్లినప్పుడు ఆమెను కలుస్తుండేవాణ్ణి. వర్తమాన వ్యవహారాలు తదితర అంశాలపై మా మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతుండేవి. అప్పుడప్పుడూ ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్ళం. నయనతారతో సమావేశమయిన ప్రతిసారీ ఆమె పట్ల నా గౌరవాభిమానాలు మరింత ప్రగాఢమయ్యేవి. నాకు తెలిసిన మరే ఇతర వ్యక్తికన్నా ఆమెలో ఒక వింత సోయగం, ఒక అపురూప సాహసం సమ్మిళితమై ఉండేవి. సదా ఆత్మగౌరవ భావనతో ఆమె ప్రవర్తించేవారు. తన కంటే తక్కువ స్థాయి వాళ్లను ఆమె నిండుగా సమాదరించేవారు. ఇన్నేళ్ల మా స్నేహంలో నయనతార నాకు ఎంతగానో సహాయమందించారు. ఇందుకు బదులుగా ఆమెకు నేను అందించిన సహాయం చాలా తక్కువ. విద్వజ్జుడు, దేశభక్తుడు అయిన ఆమె తండ్రి రంజిత్ సీతారామ్ పండిట్ గురించి నా పరిశోధనల్లో అక్కడక్కడా లభ్యమైన విశేషాలను అందించడం మాత్రమే ఆమెకు నేను చేసిన స్వల్ప సహాయం. నయనతార పదహారేళ్ల వయసులో రంజిత్ మరణించారు. ఆయన గురించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెబుతాను. కాంగ్రెస్‌వాదులు బిఆర్ అంబేద్కర్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రోజుల్లో రంజిత్ ఆయన్ని బాగా అభిమానించేవారు. అంబేద్కర్‌తో సమావేశమవడానికి కూడా ప్రయత్నించారు. సమావేశమయి ఉంటే వారిరువురూ ఆంగ్లంలో కాకుండా మాతృభాష మరాఠీలో మాట్లాడుకుని ఉండేవారని నేను భావిస్తున్నాను. మీరట్ కుట్రకేసు బాధితులుగా ఉన్న కమ్యూనిస్టుల సహాయార్థం విరాళాలు సేకరించేందుకు మామగారు మోతీలాల్ నెహ్రూ, బావగారు జవహర్ లాల్ నెహ్రూను ప్రోత్సహించింది రంజిత్ పండిట్టే. 'విశాల హృదయమూ ఉదారవాద భావాలు ఉన్న వ్యక్తి' అని రంజిత్ గురించి మీరట్ కుట్ర కేసు ఖైదీలలో ఒకరైన ముజాఫర్ అహ్మద్ అభివర్ణించారు.ఈ అభివర్ణన రంజిత్ పండిట్ తనయకు కూడా సరిగ్గా వర్తిస్తుంది. హిందూత్వవాదుల విద్వేష నేరాలు పెచ్చరిల్లిపోవడం పట్ల నిరసనగా నయనతార తన సాహిత్య అకాడమీ అవార్డును వాపస్ చేశారు. 'భారత్ తిరోగమిస్తుందని' ఆమె వ్యాఖ్యానించారు. 'సాంస్కృతిక వైవిధ్యాన్ని గురించిన మన సమున్నత భావాలను తిరస్కరిస్తోంది. సంవాద సంప్రదాయాన్ని త్యజిస్తుంది. హిందూత్వ అనే సొంత నవకల్పనకు భారత్‌ను సంకుచితపరుస్తోందని' ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్య అకాడమీ అవార్డును తిరిగి ఇచ్చివేసినందుకు బీజేపీ సామాజిక మాధ్యమాల శ్రేణులు, అవకాశవాద పాత్రికేయులు ఆమెపై దుమ్మెత్తి పోశారు. ఇందిర, నెహ్రూకు సమీప బంధువు కావడం కూడా ఆ అహేతుక విమర్శలకు ఒక ప్రధాన కారణం. నిజానికి నయనతార 1970లలోనే ఇందిర నియంతృత్వ ధోరణులను తీవ్రంగా నిరసించారు. అందుకు వ్యక్తిగతంగా ఆమె భారీ మూల్యాన్ని చెల్లించవలసివచ్చింది. అయినా ఆమె తన ప్రజాస్వామ్య నిబద్ధతను వీడలేదు. హిందూ%--%ముస్లింల మధ్య సామరస్యం విషయమై మేనమామ నెహ్రూ సూత్రబద్ధ వైఖరి నయనతారను నిస్సందేహంగా ప్రభావితం చేసింది. మహాత్మాగాంధీ జీవితం, భావ వారసత్వం ఆమె ప్రపంచ దృక్పథాన్ని తీర్చిదిద్దాయి.నేను చివరిసారి డెహ్రాడూన్ వెళ్లినప్పుడు నయనతారను ఆమె గృహంలో సందర్శించాను. రాజ్‌పుట్ రోడ్‌లో ఆమె తల్లి నిర్మించిన గృహమది. నయనతార అప్పటికే కేన్సర్ భారినపడి కోలుకున్నారు. సాహిత్య సృజనను పునరారంభించారు. హిందూత్వ సంకుచితత్వ ధోరణులతో మన రిపబ్లిక్‌కు వాటిల్లుతున్న ప్రమాదాల గురించి ఆమె పదే పదే హెచ్చరిస్తున్నారు. మా చివరి సమావేశంలో మేము ఈ విషయాల గురించే మాట్లాడుకున్నాం. అనంతరం సెలవు తీసుకుని తిరిగి వెళ్ళే సమయంలో హఠాత్తుగా నన్ను ఒక భయం ఆవహించింది. ఆమె రక్షణ గురించే ఆ భీతి. నయనతార తన తొలి తొంభైలలో ఉన్నారు. క్యాన్సర్ నుంచి బయటపడిన వృద్ధురాలు. చీకటి పడితే నిర్మానుష్యమయ్యే రోడ్డులో ఉన్న గృహంలో ఒంటరిగా ఆమె నివశిస్తున్నారు. మరి ప్రతీకార ధోరణులకు పేరు పడిన వారు అధికారంలో ఉన్నారు కదా. సైద్ధాంతిక వ్యతిరేకులపై ఎటువంటి అఘాయిత్యాలనైనా వారు ప్రోత్సహించే అవకాశముంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని 'తారా, జాగ్రత్తగా ఉండండి. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి' అన్నాను. ఆమె ఇలా సమాధానమిచ్చారు: 'రోగగ్రస్త మయ్యేందుకు నాకు సమయం లేదు. అస్వస్థత పాలయ్యేందుకు ఇది సమయం కాదు'. ఈ మే 10వ తేదీన నయనతార తన 95వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఒక రచయిత్రిగా, పౌరురాలుగా నయనతార సెహగల్ సమున్నతురాలు. మన రిపబ్లిక్ ఉత్కృష్ట విలువలు, ఉదాత్త సంప్రదాయాలు ఆమెలో నిండుగా మూర్తీభవించాయి. మహాత్మాగాంధీ జీవితం, మరణానికి ఆమె ఒక సాక్షి. ఆయన నెలకొల్పిన ఆదర్శాలతో ఆమె నేరుగా స్ఫూర్తి పొందారు. గాంధీజీ నాకు ఆయన రచనల ద్వారా మాత్రమే తెలుసు. నయనతార లాంటి భారతీయులతో వ్యక్తిగత పరిచయాలు, స్నేహ బాంధవ్యాలే మేధో కృషిలో, విశాల జీవిత కార్యాచరణలో నన్ను నన్నుగా ఉంచుతున్నాయి.

# ప్రజా ఉద్యమ లక్ష్యాలు నెరవేరుస్తారా?

సైద్ధాంతికంగా రెండు భిన్న దృక్పథాలు గల కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లు ఒక రాజకీయ సంకల్పంతో శాంతిఅభివృద్ధి అనే ఎజెండాతో ఒకే టేబుల్‌పై వారం రోజుల పాటు చర్చించిన చరిత్ర తెలుగు నేల సొంతం. అంతిమంగా ఇవి శాంతిభద్రతల అంశంగా కుదించబడి రక్తపుటేరులతో అశాంతి రాజ్యమేలిన వైనం విస్మరించలేనిది. కానీ ఇందులోని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే ఒక ఎజెండా అంశం ఆ తర్వాత మహోద్యమంగా ప్రజ్వరిల్లిన ఫలితంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిందనేది కూడా అంతే సత్యం.ప్రతాపరుద్రుని ఆత్మార్పణ, సమ్మక్క సారలమ్మ తిరుగుబాటుల నుంచి ఆత్మగౌరవంపోరాటతత్వం గల స్వయంపోషక ఆర్థిక విధానాలతో తెలంగాణ జీవన విధానం రూపొందింది. వీటి విధ్వంసం నుంచే తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న నేపథ్యంలో, వాటిని పునరుద్ధరింపజేయడమే నిజమైన ప్రజా ఎజెండా కావాలని నా అభిప్రాయం. అలాంటి ప్రజా ప్రత్యామ్నాయాన్ని తెలంగాణ ఉద్యమంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ నాలాంటి వాళ్లు ఎంతోమంది కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ లక్ష్యంతోనే కింది అంశాలను మీముందు ప్రస్తావిస్తున్నాను. నవధాన్య సంస్కృతిని తెలంగాణ ఆహార సంస్కృతిగా కొనసాగించడం, దానికోసం భూమిలేని వారికి భూమి అందించడం. నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలతో పాటు ఉద్యోగాల కల్పనలో ఉత్పత్తి రంగాలైన వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చాలి. మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలి. సామాజిక న్యాయాన్ని ఆర్థిక రాజకీయ రంగాలన్నింటిలో పాటించాలి. కులోన్మాద చర్యలకు అడ్డుకట్ట వేయాలి. ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరించాలి. మతం కంటే మానవ సేవే గొప్పదని చాటుదాం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఆర్థిక ప్రజాస్వామ్యం రాజకీయ ప్రజాస్వామ్యం అనే మహత్తర పిలుపు అర్థం వనరుల వికేంద్రీకరణ అధికారాల వికేంద్రీకరణగా మలిచినప్పుడే, నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో తెలంగాణ పరిఢవిల్లగలదని విశ్వసిస్తున్నాను. ఈ ప్రజా ఉద్యమ లక్ష్యాలు నెరవేరడంలో ప్రజా ప్రతిపక్ష శిబిరంలోని ఒక కార్యకర్తగా నా కృషి ఎల్లవేళలా కొనసాగుతుందని తెలుపుతూ, ముందస్తు పనుల వల్ల మీ ఇంటరాక్షన్‌కు హాజరుకాలేకపోతున్నందున ఈ విషయాలు మీ ముందు ఉంచుతున్నాను.

# ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ యథావిధిగానే పని చేస్తుంది: డైరెక్టర్ ఏసుదాస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసరావుపేట పరిధిలోని ఉప్పలపాడు వద్దగల ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ యథావిధిగా పనిచేస్తుందని, ఈ విద్యా సంవత్సరం కూడా అడ్మిషన్లు జరుగుతున్నాయని ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ డైరెక్టర్ బొంత ఏసుదాసు తెలిపారు. శనివారం విలేఖరుల సమావేశంలో ఏసుదాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి జిల్లా లు ప్రకటించిన నేపథ్యంలో పల్నాడు జిల్లా గా నరసరావుపేట ను ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనుటకు అధికారులకు కొంత ఇబ్బంది గా ఉండటం వలన మా స్కూల్లో డీఈఓ ఆఫీస్ రెండు గదులను మానవతా దృక్పథంతో కేటాయించడం జరిగిందని తెలిపారు.

డీఈఓ ఆఫీస్ త్వరలో జూన్ నెలాఖరులో ఉప్పలపాడు ప్రైవేట్ బిల్లింగ్ లో కి మారుస్తున్నారని తెలిపారు. కొంతమంది స్కూలు జరపకుండా డీఈవో కార్యాలయానికి ఇచ్చారని ఆ వాస్తవ ప్రచారం చేస్తున్నారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే 2022 విద్యాసంవత్సరం యథావిధిగా ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ జరుగుతుందని, అధునాతన సదుపాయాలతో క్లాస్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు నరసరావుపేట చుట్టుపక్కల ప్రజలు వారి పిల్లలను యథావిధిగా స్కూల్ కి పంపించ గలరని తెలిపారు. వేం నెల నుండి అడ్మిషన్ జరుగుతున్నాయని జూన్ నెలలో ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ నర్సరీ నుండి టెన్త్ క్లాస్ వరకు జరుగుతుందని డైరెక్టర్ తెలిపారు. నూతనంగా వచ్చే విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, అధునాతన డిజిటల్ టెక్నాలజీతో క్లాస్ రూమ్స్, ఏసీ రూమ్స్ ఏర్పాటు చేశామని, ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ విద్యలో నూతన ఒరవడి సృష్టిస్తుందని డైరెక్టర్ జేసుదాస్ తెలిపారు.

## గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




పెనుగంచిప్రోలు మే 7 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన నలుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెప్పున చెక్కులను లబ్ధిదారులకు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అందజేశారుఈ కార్యక్రమంలో ఎంపిపి మార్కపూడి గాంధీ, ఎంపిడిఓ పద్మ,చేయూత సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రేణుక మరియు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి



చిలకలూరిపేట మండలం: బొప్పూడి గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామ రాజు వంశీయులు పాల్గొనడం జరిగింది, బొప్పూడి గ్రామంలో అల్లూరి సీతారామరాజు వంశీయు లు ఉండటం చాలాసంతోషం దాయకమని గ్రామ పెద్దలు అన్నారు, ఈ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్ బాబు , ఎంపీపీ దేవినేని శంకర్రావు , వైసీపీ నాయకులు మరికొందరుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఐఐటి ఉచిత శిక్షణ



చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ లో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఇడుపులపాయ, నూజువీడు, ఒంగోలు, శ్రీకాకుళంలో సీట్లు కేటాయించడం జరుగుతుందని, కాకతీయ విద్యాసంస్థలు, జి.ఆర్ జూనియర్ కళాశాల విద్యా సంస్థల నిర్వాహకులు నిర్వాహకులు తెలిపారు. 10 తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని, విద్యార్థులకు ఐఐటి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్య ద్వారా విజ్ఞానాన్ని పొందుతాం... విద్య ద్వారా ఏది మంచి...ఏది చెడు అనే విచక్షణను తెలుసుకుంటాం. అందువలన మన ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి విద్యను అందించేందుకు విద్యార్థులకు ఐఐటి ఉచిత శిక్షణ అందిస్తున్నామని వారు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు...9966078940, 9014624582, 9492685917.

## పడిపూజ మహోత్సవ కార్యక్రమంలోసామినేని వెంకట కృష్ణప్రసాద్



వేదాద్రి ఇ మే 7 ప్రజా పాలన ప్రతినిధి:వేదాద్రి శ్రీ యోగనంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వద్ద శ్రీ న ర సింహస్వామి వారి మండల దీక్ష స్వాములచే శుక్ర వారం రాత్రి పడిపూజ, హోమగుండం ప్రవేశం, అర్చన , అభిషేకం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగి నవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పా ల్గొన్నారు అనంతరం కోదాడ భాస్కర్ మాస్టర్ చే భ జన కార్యక్రమం జరిగినది. స్వాములకు దీక్ష భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం జరిగినవిఈ కా ర్యక్రమంలో శ్రీధర్,సాయి,వేదాద్రి గ్రామ గుడారు పేర య్య సర్పంచ్, చల్లా వైకుంఠ రావుజూనెబోయిన శ్రీని వాస రావుజవ్వాజి రామారావుజవ్వాజి నరసింహా రావుభక్తులు దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నా రు.

## అల్ట్రాటెక్ సిమెంట్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 7 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో ని తొర్రగుంటపాలెం నందు అల్ట్రాటెక్ వారి సౌజ న్యం తో సుమారు 6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వా టర్ ప్లాంట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వ విప్ శాస నసభ సభ్యులు సామినేని ఉదయభాను వారి తన యులు వై సిపి యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లో ప్రవేటు సంస్థ అయిన అల్ట్రాటెక్ వారు కూడా భాగస్వామ్యం అవ్వడం హర్షనీయం అని,గతంలో కూడా స్థానిక బా లురు పాఠశాలలో పిల్లల కు భోజశాల ఏర్పాటు చే యడం జరిగింది అని, ఇప్పుడు 8 వ వార్డులో దాదా పు 6 లక్షల రూపాయల వ్యయంతో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడంచే వారిని తప్పకుండా మరొకసారి అభినందించాలని,అలాగే పట్టణంలో గ్లీ నరికి కూడా వారు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే యే డాదికి కనీసం కోటి రూపాయల ను పట్టణ మరియు నియోజకవర్గ అభివృద్ధి కి తమవంతు గా కేటాయిం చాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నామని,ఎందుకంటే పట్ట ణాన్ని సుందరంగా అభివృద్ధి చేయడానికి ప్రతిఒక్కరు తమవంతు సహాయం చేయాలని,దానికి మా వంతు గా ప్రభుత్వం తరపున వారికి ఎటువంటి సహాయం కావాలి అన్న తప్పకుండా అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో వా ర్డులో ని ప్రజలు ప్రతిరోజూ చాలా దూరం వెళ్లి మిన రల్ వాటర్ తెచ్చుకోవడం జరుగుతుందని కానీ ఇప్పు డు తమకు అందుబాటులో ప్లాంట్ ఏర్పాటు చేయ డం సంతోషంగా ఉందని,వేసవి కాలంలో వాటర్ ఇ బ్బందులు లేకుండా కూడా ఈ ప్లాంట్ దోహదపడు తుందని ఈ ప్లాంట్ నందు వాటర్ కేవలం మూడు రూపాయలకు మాత్రమే అందజేయబడుతుందని అది కూడా మెయింటినెన్స్ కోసమే అని,ఈవిష యం లో మాకు సహాయకరించిన అల్ట్రాటెక్ యాజ మా న్యం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్ర మం లో బ్యాంక్ చైర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు,, మరియు పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విద్యార్థులకు కొలువుల జాతర



నర్సాపురం, మే 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నర్సాపురం మండలం సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇటీవల పలు ప్రముఖ ఐటీ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో రికార్డు స్థాయిలో ఉద్యోగాలు సాధించారు. ప్రముఖ ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, ఐబీఎం, హెచ్ సిఎల్, ఎల్.జీ, తోషిబా, ఎనర్జీ టెక్ గ్లోబల్, డి హెచ్ ఎల్, యాక్సెంచర్ తదితర కంపెనీలు ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 628 మంది విద్యార్థులు రూ. 6 లక్షలకు పైగా ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వర్ణాంధ్ర కళాశాలలో శనివారం అచీవర్స్ డే వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎనర్జీ టెక్ గ్లోబల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బొర్రా కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు పట్ల దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర కళాశాలల చైర్మన్ కెవి సత్యనారాయణ, ట్రెజరర్ కె.వి స్వామి, డైరెక్టర్ ఎ. శ్రీహరి, ప్రిన్సిపాల్ పి పండరినాథ్ తదితరులు మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో స్వర్ణాంధ్ర కళాశాలలు ఇటీవల న్యాక్ ఏ గ్రేడ్ సాధించడం గర్వకారణమని అన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో కళాశాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించడం స్వర్ణాంధ్ర కళాశాల నిబద్ధతకు నిదర్శనమని ఇప్పటికే అనేకమంది మంది పూర్వ విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలు సాధించి తమ కళాశాలలకు పేరుప్రఖ్యాతులను తీసుకొచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఉ ద్యోగాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేసి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




చిలకలూరిపేట, మే 7 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ పల్నాడు జిల్లా కలెక్టర్ మరియూ చైర్మన్ జిల్లా రహదారి భద్రతా కమిటీ శివశంకర్ లోతేటి గారిని మర్యాద పూర్వకంగా కలసి వారిని శాలువా తో సత్కరించటం జరిగింది అని ఆ సంస్థ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి సారథ్యంలో నూతనముగా మన నరసరావుపేట పార్లమెంట్ కేంద్రాన్ని "పల్నాడు జిల్లా కేంద్రం" గా ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి మా యన్. జి. ఓ తరుపున ధన్యవాదాలు అని, మరి నూతన జిల్లా కలెక్టర్ గారైన శివశంకర్ లోతేటి గారికి స్వాగతం అని తెలిపారు. ముఖ్యంగా కలెక్టర్ గారు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అని తెలిపారు అని, దీనిపై యన్. జి. ఓ సంస్థ దృష్టి పెట్టాలి అని తెలిపారు అని అన్నారు. భారత ప్రభుత్వం మినీస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వారి సడక్ సురక్ష-జీవన్ రక్షా అనే నినాదంతో కూడిన థింక్ రోడ్డు సేఫ్టీ పోస్టర్ ని కలెక్టర్ గారి చేతులు మీదుగా ప్రారంభించడముజరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, మైథిలి తేజ, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




నందిగామ మే 7 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక రైతు పేటలో గల నారాయణ ఇ టెక్నో హైస్కూల్ నందు గ్రా డ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగా యి ఈ వేడుకలకుముఖ్య అతిథిగా మునిసిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నం పాల్గొన్నారు.ఈ సంద ర్భంగాఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదు వుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని దీవించారు .ప్రిన్సిపాల్ నాగసాయి మాట్లాదుతూ విద్యార్థులు 6 తరగతి నుంచే ఫౌండేషన్ గట్టిగా ఉ ండాలని నారాయ ణ లో 6 నుంచి ఐఐటి సిలబస్ ఉంటుందని చెప్పినా రువిద్యార్థులు రక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు వీ క్షకులకు అలరించాయి .ఇంకా ఈ కార్యక్రమంలో వై స్ ప్రిన్సిపాల్ రోజా 'డీన్ స్వప్న మేడం 'ఏవో రసూల్ 'ఉపాధ్యాయులు 'విద్యార్థులు పాల్గొన్నారు

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: వీరంకి వీరాస్వామి



నందిగామ వేం 7 ప్రజా పాలన ప్రతినిధి:అకాల వర్షాల వలన నష్టపోయిన ధాన్యం రైతాంగాన్ని వెంటనే రా ష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నందిగామ మండల పా ర్టీ ప్రసిడెంట్ వీరంకి వీరాస్వామి ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.శుక్రవారం అకాల వర్షాల వలన ధాన్యం రై తాంగం పూర్తిగా దెబ్బతిన్నరనివెంటనే తడిచిన, రం గుమారిన ధాన్యం ను ప్రభుత్వం ఉ న్నపళంగా కొను గోలు చేసి రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని వీరాస్వామి డిమాండ్ చేశారుఏ ఒక్క అధికారి కూడా రైతు వైపు కానీ రైతాంగం కన్నీరు తుడిచే ప్రయత్నం కూడా చేయకపోవడం చాలా దుర్మార్గ%శీ% అనీరైతాంగం పక్షాన రైతన్నల కష్టాలను తీర్చేందుకు ప్రధాన ప్రతి పక్షంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదియ్యడానికి తెలు గుదేశం పార్టీ ఎప్పుడు ముందే ఉంటుందనీ వీరా స్వా మి అన్నారువెంటనే రైతాంగానికి పూర్తి స్థాయిలో న్యా యం చేయాలనీ లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ తర పున తీవ్ర ఉద్యమరూపం దాల్చేలా ఉద్యమిస్తామని వీరంకి వీరాస్వామి ప్రభుత్వన్నీ హెచ్చరించారు.

## పార్టీ శ్రేణులకు లీగల్ సెల్ ఎల్లప్పుడు అండగా ఉండాలి: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం : వేం 7, ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు మాదివాడ వెంకట నరసింహా రావు, మాజీ అధ్యక్షుడు పుప్పాల ప్రసాద్, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణి కుమార్‌లు శనివారం మాజీమంత్రికొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి లీగల్ సెల్ పై పలు అంశాలను మాజీమంత్రి కొల్లు రవీంద్రతో చర్చించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు న్యాయపరంగా ఏ కష్టమొచ్చిన లీగల్‌సెల్ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి లీగల్‌గా సహకరించాలని సూచించారు. వచ్చేది ఎన్నికల సమయం కాబట్టి పార్టీ శ్రేణులకు లీగల్‌గా అనేక రకాలైన ఇబ్బందులను నేటి వైసిపి పాలకులు కలుగుజేస్తున్నారు కాబట్టి లీగల్‌గా వాటిని తిప్పికొట్టేవిధంగా లీగల్ సెల్ మరింత బలోపేతమై పార్టీ శ్రేణులకు అండగా ఉండాలన్నారు. లీగల్ సెల్‌కు రాష్ట్రపార్టీ తరుపున జాతీయ అధ్యక్షుడు మరియు రాష్ట్రపార్టీ పెద్దలు అండగా ఉంటారని తెలిపారు.

## లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేలా కృషి చేయాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 07:వేసవి పూర్తయ్యేలోపు హౌస్ ఫర్ లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేలా హౌసింగ్ సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో వెంకటరమణ సూచించారు.జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాల మేరకు హౌస్ ఫర్ ఆల్ గృహాల పురోగతిపై హౌసింగ్ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రమణ సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి లో ఇల్లు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని, అధికారులు లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 98 వ వర్ధంతి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే07: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి అన్నారు.గుడివాడ మున్సిపల్ కార్యాలయం వద్ద గల స్వతంత్ర సమర యోధులు అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 98వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడవుల్లో నివసించే ఆదివాసీలను దోచుకుంటున్న బ్రిటిష్ వారిని ఎదిరించిన అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకుని నేటి కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా యువత పోరాటాలు చేయాలని ఆర్ సి పి రెడ్డి పిలుపునిచ్చారు.

## బండ్లమ్మ తల్లికి సువర్ణ ఆభరణాల అలంకరణ



చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసియున్న బండ్లమ్మ అమ్మవారి ప్రాచీన సువర్ణ బంగారు అభరణములు అలంకరణ కార్యక్రమంలో శనివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రాచీన ఆభరణాలూ అలంకరణ కార్యక్రమం నిర్వహించారు.ఆభరణాలలో డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి దంపతులు అర్చక స్వాములకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి జి. నరసింహామూర్తి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు మోదుగుల ప్రభాకరరెడ్డి, అధికారులు, అర్చకస్వాములు, సిబ్బంది, నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ కరెంటు చార్జీల దెబ్బకు కుదేలవుతున్న ఆక్వారంగం: కొల్లు రవీంద్ర

మచిలీపట్నం : మే 7, 2022 ప్రజాపాలన :రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఏగుమతులలో ఎక్కువ ఆదాయ వనరుగా వున్న మత్స్య సంపద ఆక్వారంగం. అలాంటి ఆక్వా రంగం రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అపరిపక్వ నిర్ణయాలతో అడ్డుగోలుగా పెంచిన కరెంటు చార్జీల వల్ల ఆక్వారంగం కుదేలయ్యే ప్రమాదం ఏర్పడింది. ఏప్రిల్ వరకు యూనిట్‌కు రూ 2 లతో ఉన్న కరెంటు చార్జీ ఈనెల మేలో ఒకేసారి 3.75పైసలు పెరిగి పోయింది. ఒకేసారి మత్స్యరైతు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. ఇప్పటికే అప్రకటిత విద్యుత్ కోతల వలన జనరెటర్లు, అప్పులు, వడ్డీలు ఇలా అనేక సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్న ఆక్వా రైతుకు ఇప్పుడు కరెంటు చార్జీలు ఒకేసారి 3.75 పెంచి గోరుచుట్టుపై రోకటి పోటు అన్న విధంగా జగన్ ప్రభుత్వం దెబ్బకొట్టింది. ఒకప్పుడు రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య అని




పేపర్లో చదివేవాళ్ళం ఈ ప్రభుత్వం ఇలాగే కొనసాగి, ఈ కరెంటు చార్జీలు ఇలానే ఉంటే ఇంక కొన్ని రోజుల్లో మత్స్యకారుల ఆత్మహత్యలు అని చదవాల్సివస్తుంది. ఇప్పటికే రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది, ఇంక కాస్తోకూస్తో ఆదాయం తెచ్చిపెడుతున్న ఆక్వారంగాన్ని కూడా ఈ కరెంటు చార్జల పోటుతో చంపేస్తున్నారు. రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్ళాలని అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. నాడు చంద్రబాబు నాయుడు ఆక్వా రంగానికి అనేక సబ్సిడీలు ఇచ్చి, ట్రాన్స్ ఫార్మర్‌లు ఇచ్చాడు, విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మించాడు, వారికోసం రహదారులను నిర్మించాడు, వారికి సలహాలు సూచనలకు ప్రత్యేక ఏర్పాటు చేసి, కేవలం రూ 2 రూపాలకే యూనిట్ కరెంటు, నాణ్యమైన, కోతలు లేని కరెంట్ సరఫరా చేసి వారి అభివృద్ధి తోడ్పడ్డాం. వేటనిషేదం డబ్బులు ఎప్పటికప్పుడు ఇచ్చి వారిని ఆదుకుంది. పాదయాత్రలో ఆక్వా రంగాని 1.50కే యూనిట్ కరెంటు అని హామీ ఇచ్చి ఇప్పటి వరకు కనీసం దాని గురించి మట్లాడింది లేదు. ఇప్పటి వరకు వైసిపి ప్రభుత్వం వేట నిషేద భృతి ఇవ్వకపోవడం సిగ్గుచేటు. మళ్ళీ మత్స్యకారులను మేమే ఉద్ధరిస్తాం అని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుంది ఈ సిగ్గులేని ప్రభుత్వం. మహిళలైతే ఇక ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోని బ్రతకాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి దాపురించింది. రాష్ట్రంలో కోకైన్, గంజాయి మత్తు పదార్థాలు, నాటు సారా ఇలా విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ అందుబాటులో ఉండటంతో దాని బారిన పడిన యువకులు ఈ అఘాయిత్యాలకు వడికడతారో అని ప్రజలు భయపడుతున్నారు. గతంలో ఎక్కడైనా అరాచకాలు జరిగితే బీహారును ఉదాహరణగా పేర్కొనేవారు కానీ ఇప్పుడు బీహారును దాటి ఆంధ్రప్రదేశ్‌గా చెప్పుకుంటున్నారు. అది మన ఘనత వహించిన జనగ్ మోహన్ రెడ్డి సాధించిన రాష్ట్ర అభివృద్ధి. అందుకే తెలుగుదేశం పార్టీ చెబుతుంది రాష్ట్రం మరళా బ్రిటీష్ పాలనలోకి పోతుంది. జరిగే పరిణామాలు, సంఘటనలు చుస్తుంటే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మరో స్వతంత్ర పోరాటం చేయాల్సి వస్తోంది అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ పరిపాలన ఇలాగే కొనసాగితే రాష్ట్రం అంధకారంమై ప్రజల మనుగడకే ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సమావేశంలో బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, కుంచే నాని, పిప్పళ్ళ కాంతారావు, పంచపర్వాలా కాశీవిశ్వనాథ్, తలారి సోమశేఖర్, కొక్కిలిగడ్డ రమేష్, గట్టు సశీలమణి, రాళ్ళకొట్టు రాము, దింటకుర్తి సుధాకర్, బొడ్డు నాగరాజు, బొడ్డు శ్రీను, రాయపూడి ప్రసాద్ చిన్ని, తిరుమాణి నారాయణ, లంకే హరికృష్ణ, యువరాజు, దిలీప్, పళ్ళపాటి అభినవ్, కొరసికశీను, సాయి, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ లైబ్రరీలే ప్రభుత్వ లక్ష్యం: చైర్మన్ మందపాటి




పొన్నూరు మే07( ప్రజా పాలన ప్రతినిధి) : రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయ వ్యవస్థను పటిష్ట పరిచి కాలానుగుణంగా డిజిటల్ లైబ్రరీలను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సం కల్పించారని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరి రావు అన్నారు. శనివారం స్థానిక శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం గ్రంథాలయాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ప్రస్తుత భవనం నుండి పురాతనమైన గ్రంథాలను భద్ర పరచడమే కాక వాటిని డిజిటల్ పద్ధతిలో మార్పులు చేసి గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరు గ్రంధ పఠనం చేసేందుకు చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ గ్రంథాలయ ప్రాముఖ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి




పొన్నూరు మే 07(ప్రజా పాలన ప్రతినిధి) : గుర్తు తెలియని మగ శవము నేతాజీ నగర్ లోని 17వ వార్డు, ఫస్ట్ లైన్, జిమ్ ఎదురు 75-80 వయస్సు గల వ్యక్తి చనిపోయాడు. పొన్నూరు టన్ పోలీస్ స్టేషన్ కు వాలంటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొన్నూరు అర్బన్ పోలీస్ లు కేసు నమోదు చేశారు. వృద్ధుడురంగు-నలుపు దుస్తువులు/చొక్కా స్కై బ్లూ కలర్, బ్లూ గళ్ళ లుంగీ కలిగి ఉన్నాడు. బట్టతల కలిగి ఉండి తెల్లని గడ్డంతో ఉన్నాడు. చేతిలో సిమెంట్ కలర్ కలిగిన సంచి ఉండి అందులో మూడు జతల బట్టలు ఉన్నాయి. ఈ గుర్తు తెలియని శవం యొక్క సమాచారం తెలిసిన యెడల పొన్నూరు టౌన్ పోలీసులు స్టేషన్ వారికి వలసిందిగా తెలపడమైనది .

## మహిళలను వేధించిన ఆకతాయిలు




పొన్నూరు మే07( ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక రైల్వే స్టేషన్ లో శుక్రవారం మహిళ తన ఊరు వెళ్లేందుకు ఫారం మీద రైలు కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఇద్దరు యువకులు మద్యం సేవించి యువతిని వేధిస్తుండగా అటుగా వస్తున్న పోలీస్ గమనించి ఆ యువతి దగ్గర సెల్ఫోన్లో స్టేట్మెంట్ తీసుకొని ఇద్దరు యువకులను స్టేషన్కు తరలించారు. అర్బన్ సీఐ శరత్ బాబు ఆధ్వర్యంలో ఇద్దరు యువకులను విచారిస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ను మరియు ఎ.సి.పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన సి.పి క్రాంతి రాణా టాటా



నందిగామ మే 7 ప్రజా పాలన ప్రతినిధి: సి పి క్రాంతి రాణాటాటా పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించా రు ఈ కార్యక్రమంలో భాగంగా ఎసిపి కార్యాలయం వ ద్ద చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు మజ్జిగ ప్యాకె ట్లు పంపిణీ చేశారుపలు రికార్డులు, సేష్టన్ ను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారుకేసులు త్వరితగతిన పరిష్కారించే దిశగా పనిచేయాలని కేసుల విషయ మై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ క్రొత్తగా ఏర్పాటు అయిన ఎన్టీఆర్ జిల్లా కమీషనరేట్ సిబ్బందిని, వాహనాలను పెంచి అభి వృద్ధి చెస్తామన్నారు నందిగామ లోని క్రైమ్ రేట్ ఎ లా ఉందో పరిశీలించానని రోడ్డు యాక్సిడెంట్ నివార ణ చర్యలకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. సి.పి వెంట డిసిపి పి.జాషువాఏసీపీ నాగేశ్వరరెడ్డి, సీ ఐ కనకరావు, యస్ఐ సురేష్, పండు దొర సిబ్బంది పాల్గొన్నారు

## ఫీల్డ్ లేబర్ సొసైటీ భూములపై అక్రమార్కులు దందా అరికట్టండి అధికారులు



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 7:గోకవరం మండల కేంద్రంలో అర్థ శతాబ్ద కాలంగా దళితులకు చెందిన ఫీల్డ్ లేబర్ సొసైటీ కి చెందిన భూములను కొందరు అక్రమార్కులు రికార్డులు తారుమారు చేసి తప్పుడు రిజల్యూషన్స్ పాస్ చేస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. ఈ విషయంపై గతంలో బహుజన పరిరక్షణ సమితి అధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో కలెక్టరు వారికి ఫిర్యాదు చేయగా వారు మండల మేజిస్ట్రేట్ వారికి విచారణ నిమిత్తం ఆదేశించారు. అక్రమార్కులు విచారణ జరుగుతున్న సదరు భూముల్లో నిర్మాణాల కొరకు పనులు కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై బహుజన పరిరక్షణ సమితి సభ్యులు,మరియు భీమ్ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తొర్లపాటి శీతల్ మాట్లాడుతూ అవినీతి రహితంగా,అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతూ,ఉద్దేశ్య పూర్వకంగానే అస్సలు ప్రమేయమేలేని స్థానిక ఎమ్మెల్యే పేరు వాడుతూ ప్రభుత్వంలోని కొందరు ప్రతిపక్షాలతో కలిపి ప్రజలను మభ్యపెడుతూ దళితులకు చెందిన సొసైటీ భూములను అమ్మివేయటం దారుణం అన్నారు. ఈ అక్రమ అమ్మకాలపై కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసినా వారి ఆదేశాలను కూడా బేకాతరు చేస్తున్న స్థానిక అధికారుల తీరు ఆక్షేపనీయం అని,ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని మాట్లాడారు. తదుపరి ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారిని వివరణ కోరగా స్పందించి వారు తక్షణ చర్యగా 188 జీవో ఆధారంగా విచారణ జరుపుతున్న సదరు భూముల్లో హెచ్చరిక బోర్డులు మరియు కంచెను ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో కుసుమ మోహన్ బాబు,గునిపే సూర్యచంద్ర,ఇజ్జిన కిరణ్ కుమార్,జక్కల నాగేశ్వరరావు, గునిపే రవిచంద్ర,నేతల నరేంద్ర,గునిపే బాలచంద్ర,జక్కల నగేష్,కోట వీరబాబు,చిక్కాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యం



భీమవరం, మే 7 (ప్రజాపాలన ప్రతినిధి) :కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించడమే లోక్ అదాలత్తుల ముఖ్యోద్దేశమని 3వ అదనపు జిల్లాజడ్జి పి.శ్రీసత్యాదేవి అన్నారు. జూన్ 26వ తేదీన జరిగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3 వ అదనపు జిల్లాకోర్టులో పెండింగులో ఉన్న మోటార్ వాహనాల ప్రమాద భీమా కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా సంబందిత ఇన్సూరెన్స్ కంపెనీల తరపు న్యాయవాదులు కక్షిదార్ల తరపు న్యాయవాదులతో సమావేశాన్ని శనివారం స్థానిక 3వ అదనపు జిల్లాకోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్ పర్సన్ మరియు 3వ అదనపు జిలాజడ్జి పి. శ్రీ సత్యాదేవి నిర్వహించారు. ఉన్నత న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు 5 లక్షలలోపు ఉన్న ఎమ్.వి.ఓ.పి కేసులు, ప్రోనోట్ కేసులు, ఎగ్జిక్యూషన్ కేసులు మరియు 2 లక్షలలోపు చెక్ బౌన్స్ కేసులను గుర్తించి నోటీసులు జారీ చేయనున్నట్లు న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు సహకరించి రాబోయే జూన్ 26 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు రాజీ చేసేవిధంగా కక్షిదారులతో సమన్వయమై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె కోరారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యూటన్, సీనియర్ న్యాయవాదులు నిమ్మల సత్యనారాయణ, ఏఎస్ రామకృష్ణ, ఇన్సూరెన్స్ కంపెనీ మరియు కక్షిదారుల న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహిమాన్విత శ్రీ జైష్టలక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు భారీ విరాళం



వినుకొండ మే 07 (ప్రజాపాలన ప్రతినిధి): దేశంలోనే రెండవదిగా మన 2 తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా నిర్మాణం గావించుకొని జూన్ 9 వ తారీకు నాడు విగ్రహ ప్రతిష్ట మొత్తమునకు సిద్ధమైన మహిమాన్విత శ్రీ జైష్టలక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం భవానిపురం కు చెందిన తల్లపు నేని. శేఖర్ రావు ,వీరి ధర్మపత్ని భవాని దేవి, మరియు వీరి కుమారుడు. శ్రీకాంత్, ఐదు లక్షల 4 వందల 55 రూపాయలు భారీ విరాళము ను అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి పరమేశ్వర రావు తెలిపారు. ఈ మొత్తమును ప్రతిష్ట కార్యక్రమం హెూమ నిర్వహణకు ఉపయోగించమని వారు ప్రత్యేకంగా కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కోట. కామేశ్వరరావు, ఉపాధ్యక్షులు రేవిళ్ళ. శ్రీనివాస రావు, కామిశెట్టి. గురువులు ,కార్యదర్శి కూరాకుల. రాము, సహాయ కార్యదర్శులు టి. కేశవ బాబు, శాసనాల. నాగేశ్వరరావు, కోశాధికారి బూదాటి. సాయి కృష్ణ, సహాయ కోశాధికారి పి. తేజ కుమార్, రామదుగు. కోటేశ్వరరావు ,మరియు 30 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ లేబర్ సొసైటీ భూములపై పలువురు అక్రమార్కులు దందా అరికట్టండి: అధికారులు



గోకవరం ప్రజా పాలన విలేఖర మే 7: మండల కేంద్రం గోకవరం అర్థ శతాబ్ద కాలంగా దళితులకు చెందిన ఫీల్డ్ లేబర్ సొసైటీ కి చెందిన భూములను కొందరు అక్రమార్కులు రికార్డులు తారుమారు చేసి తప్పుడు రిజల్యూషన్స్ పాస్ చేస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. ఈ విషయంపై గతంలో బహుజన పరిరక్షణ సమితి అధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో కలెక్టరు వారికి ఫిర్యాదు చేయగా వారు మండల మేజిస్ట్రేట్ వారికి విచారణ నిమిత్తం ఆదేశించారు. అక్రమార్కులు విచారణ జరుగుతున్న సదరు భూముల్లో నిర్మాణాల కొరకు పనులు కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై బహుజన పరిరక్షణ సమితి సభ్యులు,మరియు భీమ్ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తొర్లపాటి శీతల్ మాట్లాడుతూ అవినీతి రహితంగా,అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతూ,ఉద్దేశ్య పూర్వకంగానే అస్సలు ప్రమేయమేలేని స్థానిక ఎమ్మెల్యే పేరు వాడుతూ ప్రభుత్వంలోని కొందరు ప్రతిపక్షాలతో కలిపి ప్రజలను మభ్యపెడుతూ దళితులకు చెందిన సొసైటీ భూములను అమ్మివేయటం దారుణం అన్నారు. ఈ అక్రమ అమ్మకాలపై కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసినా వారి ఆదేశాలను కూడా బేకాతరు చేస్తున్న స్థానిక అధికారుల తీరు ఆక్షేపనీయం అని,ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని మాట్లాడారు. తదుపరి ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారిని వివరణ కోరగా స్పందించి వారు తక్షణ చర్యగా 188 జీవో ఆధారంగా విచారణ జరుపుతున్న సదరు భూముల్లో హెచ్చరిక బోర్డులు మరియు కంచెను ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో కుసుమ మోహన్ బాబు,గునిపే సూర్యచంద్ర,ఇజ్జిన కిరణ్ కుమార్,జక్కల నాగేశ్వరరావు, గునిపే రవిచంద్ర,నేతల నరేంద్ర,గునిపే బాలచంద్ర,జక్కల నగేష్,కోట వీరబాబు,చిక్కాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ



గోకవరం ప్రజా పాలన విలేఖరి మే 7గోకవరం మండలం పరిధిలో పలు రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మాధవ్రావు సందర్శించారు మొదటిగా కృష్ణునిపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు భరోసా లబ్ధిదారుల ఫేస్ .1 జాబితాను సమీక్షించారు అనంతరం కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రం పరిశీలించారు ఈ కార్యక్రమంలో డి డి ఏ. డి ఆర్ సి. బోసు బాబు ఏ డి ఏ బి మల్లికార్జున రావు తనిఖీలు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి జి వాణి తెలిపారు

## డివిజన్, మండల కేంద్రాల్లోనూ స్పందన కార్యక్రమం



భీమవరం, మే 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల 9వ తేదీ సోమవారం భీమవరం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కార్యాలయాల్లోనూ, మండల కార్యాలయాలలోను స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్పందనకు వచ్చే పిర్యాదుదారులు విధిగా కోవిడ్ నిబంధనలను పాటించాలని మాస్కు తప్పనిసరిగా ధరించి భౌతికదూరం పాటించాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## భవిష్యత్ అంతా ఆర్టిఫిసియల్ ఇంటిలెజెన్స్‌దే



పొన్నూరు మే07( ప్రజా పాలన ప్రతినిధి) :రానున్న కాలంలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని హైదరాబాద్‌లోని మ్యాథ్‌వర్క్స్ ఇంజినీరింగ్ డైరక్టర్ డాక్టర్ శాంతి స్వరూప్ మేడసాని పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో “ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఇన్ అటానమస్ సిస్టమ్స్” అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శాంతి స్వరూప్ మేడసాని మాట్లాడుతూ విద్యార్థులు డిస్కవరీ, ఇన్వెన్షన్, ఇన్నోవేషన్ అనే మూడు అంశాలపై దృష్టిసారించాలన్నారు. ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలు సొంతం చేసుకోవాలనే విద్యార్థులు మెషిన్ లెర్నింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, నెట్‌వర్కింగ్, ప్రోగ్రామింగ్, అనలిటిక్స్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఎడ్జ్ కంప్యూటింగ్‌తో పాటు సాఫ్ట్‌స్కిల్స్ ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ డివైస్‌ల డిజైనింగ్ కోసం ఆటోక్యాడ్ టెక్నాలజీ అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. స్మార్ట్ డివైసెస్, స్మార్ట్ హెూమ్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి రంగాలు వేగంగా విస్తరిస్తుండటం వలన ఏఐలో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వెల్లడించారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీ రోజు రోజుకు సరికొత్త పుంతలు తొక్కుతుందన్నారు. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం మన దైనందిన జీవితాలను మరింత సౌకర్యవంతం చేస్తుందన్నారు.



## పుష్ప" గాడ్ లెవెల్ క్రేజ్..తగ్గేదేలే అంటున్న వరల్డ్ మహిళా బౌలర్.!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ సినిమా "పుష్ప". రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ సినిమాల్లో మొదటి భాగం గత ఏడాది డిసెంబర్ లో సెట్టింగ్ హిట్ అయ్యింది.పాన్ ఇండియా లెవెల్లో కూడా అన్ని భాషల్లో మంచి వసూళ్లు కొల్లగొట్టి అల్లు అర్జున్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలవగా ఈ సినిమా సెట్ చేసిన కొన్ని ట్రెండ్ లు అయితే ఇంకా కొనసాగుతున్నాయి. అల్లు అర్జున్ చేసిన తగ్గేదేలే మ్యానరిజం అయితే ఇప్పుడు నేషనల్ ఇంటర్నేషనల్ క్రికెట్ లో గాడ్ లెవెల్ క్రేజ్ తో వైరల్ గా మారింది.తాజాగా అయితే ఓ ఇంటర్నేషనల్ మహిళా క్రికెట్ లో ఓ మహిళా బౌలర్ తన వికెట్ తీసాక ఆ హ్యాపీ సెలెబ్రేషన్స్ ని తగ్గేదేలే అంటూ అల్లు అర్జున్ టైప్ లో రెండు సార్లు అంటూ చేసింది. ఆమెతో పాటు మరో ఇద్దరు కూడా చెయ్యడం మరింత ఆసక్తిగా మారింది. దీనితో ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. మొత్తానికి అయితే పుష్ప సెట్ చేసిన ట్రెండ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.





## నయనతార పెళ్ళికి డేట్ ఫిక్స్ అయ్యిపోయిందట.!



సౌత్ ఇండియన్ సినిమా దగ్గర హీరోయిన్స్ లో కూడా కొందరి భారీ క్రేజ్ ఉంది. అలనాటి హీరోయిన్ లలో లేడీ సూపర్ స్టార్ గా తమిళ ప్రేక్షకులు పిలుచుకునే హీరోయిన్ నయనతార కూడా ఒకరు. అయితే నయన్ ఇప్పటి వరకు యాక్టీవ్ లో ఉన్న సీనియర్ హీరోయిన్స్ లో ఇంకా పెళ్లి చేసుకోకుండా ఉన్నారు. కాకపోతే ప్రముఖ దర్శకుడు విగ్నేష్ శివన్ తో మాత్రం ఆల్రెడీ డేటింగ్ లో ఉన్నారన్న మాట అయితే అందరికీ తెలిసిందే. మరి ఇప్పుడు ఎట్టకేలకు ఈ ఇద్దరు పెళ్లి పీటలు ఎక్కబోతున్నారని తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. వాలారు చెబుతున్న దాని ప్రకారం అయితే వీరిద్దరి వివాహం ఈ రాబోతున్న జూన్ నెల 9వ తారీఖున జరగబోతోందట. అది కూడా తిరుమల తిరుపతి సన్నిధానంలో వారు తమ వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై అయితే అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

## సందీప్ కిషన్ కిల్లింగ్ లుక్ అదిరింది




విభిన్నమైన చిత్రాలతో హీరోగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు యంగ్ హీరో సందీప్ కిషన్. ప్రస్తుతం పంథా మార్చుకుని ఇప్పుడు పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం మైఖేల్. విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటిస్తున్నారు.రంజిత్ జయకోడి దర్శకుడు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పీ కరణ్ సీ ప్రొడక్షన్స్ ఎల్ ఎల్ పీ బ్యానర్ పై నారాయణ్ దాస్ కె. నారంగ్ సమర్పణలో భరత్ చౌదరి పి. రామ్మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శనివారం సందీప్ కిషన్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు.ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ ని ఇష్టపడే సందీప్ కిషన్ ఈ చిత్రంలోనూ ఛాలెంజింగ్ రోల్ లో కనిపించబోతున్నారు. పాన్ ఇండియా వైడ్ గా అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీ కోసం సందీప్ కిషన్ భారీ స్థాయిలో వర్కవుట్స్ చేశారు. కంప్లీట్ గా తన సరికొత్త మేకోవర్ లోకి వచ్చేశారు. సిక్స్ ప్యాక్ బాడీతో కిల్లింగ్ లుక్ లోకి ట్రాన్స్ ఫార్మ అయిపోయాడు. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో సందీప్ కిషన్ కిల్లింగ్ లుక్ లో సిక్స్ ప్యాక్ బాడీలో కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది.చుట్టూ గన్స్ కత్తులు పట్టుకుని దుండగులు దాడికి దిగుతుంటే మధ్యలో నిలబడి చేతిలో గన్ పట్టుకుని గుబురు గడ్డం.. థిక్ హెయిర్ .. సిక్స్ ప్యాక్ బాడీతో మ్యాచో మ్యాన్ గా సందీప్ కిషన్ కనిపిస్తున్న తీరు టెర్రిఫిక్ గా వుంది. బ్లడ్ షేడ్ థీమ్ లో డిజైన్ చేసిన పోస్టర్ సినిమా మూడ్ ని తెలియజేస్తూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే పోస్టర్ పై దేవుడు మాత్రమే క్షమిస్తాడు అంటూ కనిపిస్తున్న స్లోగన్ ఇంట్రెస్టింగ్ వుంది. ఓవరాల్ గా చూస్తే మైఖేల్ సందీప్ కిష్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా సాగే యాక్షన్ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది.స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో విలన్ గా కనిపించబోతున్నారు. మజిలీ ఫేమ్ దివ్యాన్ష కౌశిక్ మీరోయిన్ గా నటిస్తుండగా వరలక్ష్మీ శరత్ కుమార్ వరుణ్ సందేష్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ మధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సంచలనాలు సృష్టిస్తుండటంతో ఈ చిత్రాన్ని కూడా పాన్ ఇండియా వైడ్ గా తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఏక కాలంలో రిలీజ్ చేయబోతున్నారు

## ఇంతకీ సర్కారు వారి చీఫ్ గెస్ట్ ఎవరు..?

సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'సర్కారు వారి పాట' సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ మే 12న వరల్డ్ వైడ్ గా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే వదిలిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. సాంగ్స్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేశాయి.ఇటీవల వచ్చిన ట్రైలర్ అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించి సినిమాకు కావాల్సినంత బజ్ తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా సర్కారు వారి సందడి కనిపిస్తోంది. మహేష్ బాబు చాలా కాలం తర్వాత చేస్తున్న కమర్షియల్ సినిమా కావడం.. ట్రైలర్ లో మాస్ స్వాగ్ తో ఆకట్టుకోవడంతో రిలీజ్ కోసం అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేయడానికి 'మా మా మహేషా' అనే మాస్ సాంగ్ ని విడుదల చేయబోతున్నారు. అంతేకాదు గ్రాండ్ గా ప్రీ-రిలీజ్ ఈవెంట్ కు సన్నాహాలు చేస్తున్నారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ యూసఫ్ గూడా పోలీస్ గ్రౌండ్స్ లో ఈ వేడుక



జరగనుంది. అయితే దీనికి ముఖ్య అతిథిలుగా ఎవరు హాజరవుతారనేది మేకర్స్ వెల్లడించలేదు. గ్రాండ్ పార్టీకి ఎవరు గెస్టులుగా రాబోతున్నారో ఊహించగలరా అని ఈవెంట్ మేనేజ్మెంట్ వాళ్ళు ట్వీట్లు పెడుతున్నారు. సాధారణంగా హీరో మరియు మేకర్స్ తో సన్నిహితంగా ఉండేవారు.. తదుపరి సినిమా చేసే వారు అతిథులుగా వస్తుంటారు. సర్కారు వారి చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండడంతో.. అదే బ్యానర్ లో సినిమా చేయనున్న పవన్ కళ్యాణ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరు కాబోతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలానే మహేష్ బాబుతో నెక్స్ట్ సినిమా చేయనున్న లెజండరీ డైరెక్టర్ దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చీఫ్ గెస్టుగా వస్తారని అంటున్నారు. ఇతర ముఖ్య అతిథి వచ్చినా రాకపోయినా 'బాహుబలి' డైరెక్టర్ ఖచ్చితంగా ప్రీ-రిలీజ్ ఈవెంట్ కు వస్తారని అంటున్నారు. ఎందుకంటే ఇటీవల కాలంలో ప్రతీ పెద్ద సినిమా ఫంక్షన్లలో జక్కన్న అతిథిగా కనిపిస్తున్నారు. ఇకపోతే %వావూ% ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తమిళ హీరో విజయ్ గెస్టుగా వస్తారని ఓ రూమర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. మహేష్ బాబుతో సన్నిహిత సంబంధాలు కలిగివున్న దర్శకుడు వంశీ పైడిపల్లి.. ఇప్పుడు విజయ్ తో ఓ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ కోసం ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో హైదరాబాద్ లోనే ఉన్నారు. అందులోనూ మహేష్ - విజయ్ లకు ఒకరిపట్ల మరొకరికి గౌరవాభిమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఒకే వేదికను పంచుకునే అవకాశం ఉందని అంటున్నారు.అంతేకాదు మహేష్ తో క్లోజ్ ఫ్రెండ్ షిప్ కొనసాగించే ఎన్టీఆర్ లేదా రామ్ చరణ్ ఈ ఈవెంట్ కు వచ్చినా బాగుంటుంటుందని సినీ అభిమానులు భావిస్తున్నారు. మహేష్ తో 'పోకిరి' 'బిజినెస్ మ్యాన్' వంటి బ్లాక్ బస్టర్స్ తీసిన దర్శకుడు పూరీ జగన్నాథ్ కూడా సర్కారు వారి వేడుకలో భాగం అవుతారని అంటున్నారు. ఇది పూరీ శిష్యుడు పరశురామ్ డైరెక్ట్ చేసిన సినిమా అనే సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.అయితే గత కొంతకాలంగా మహేష్ - పూరీ మధ్య అంతా బాగా లేదనే రూమర్స్ ఉన్నాయి. ఒకవేళ వీరిద్దరూ ఒక స్టేజీని పంచుకుంటే ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. ఏదైతేనేం మహేష్ బాబు కాకుండా అదే స్థాయి ఉన్న ఇతర స్టార్ హీరో మరియు స్టార్ డైరెక్టర్ ఎవరైనా ఈవెంట్ ను గ్రేస్ చేస్తే అది ఖచ్చితంగా ఎపిక్ అవుతుందని చెప్పాలి. మరి ఈరోజు సాయంత్రం జరగబోయే కార్యక్రమానికి ఎవరు చీఫ్ గెస్టులుగా వస్తారో చూడాలి.

## రౌడీ హీరో విజయ్‌తో బుట్టబొమ్మ జత కట్టనుందా?



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, పూరి జగన్నాథ్ డైరెక్షన్‌లో రెండో సినిమా 'జనగణమన' చేస్తున్న సంగతి తెలిసిందే. లైగర్ సెట్స్‌పై ఉండగానే ఈ మూవీని అనౌన్స్ చేశారు. అయితే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో విజయ్ సైనికుడిగా కనిపించనున్నాడు. అయితే ఈ సినిమాలో విజయ్ సరసన ఎవరు నటించనున్నారన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. గతంలో విజయ్ సరసన దివంగత నటి, 'అతిలోక సుందరి' శ్రీదేవీ కూతురు జాన్వి కపూర్ నటించనుందని ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఏ సౌత్ సినిమాకు తాను సంతకం చేయలేదని జాన్వి కపూర్ క్లారిటీ ఇవ్వడంతో ఆ పుకార్లకు చెక్ పడింది. దీంతో మరోసారి జనగనమణలో హీరోయిన్ ఎవరన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో 'బుట్టబొమ్మ' పూజ హెగ్డే విజయ్‌తో జతకట్టనుందంటూ వార్తలు తెరమీదకి వార్తలు వచ్చాయి. ఇప్పటికే డైరెక్టర్ పూరి ఆమెను సంప్రదించినట్టుగా సమాచారం. దీనికి సంబంధించిన అధికార ప్రకటన కూడా త్వరలోనే రానుందని తెలుస్తుంది.

## రివర్స్ గేర్ వేసిన ఫాదర్-సన్ కాంబినేషన్స్!

స్టార్స్ కాంబినేషన్స్ అంటేనే అంచనాలు పతాక స్థాయికి చేరతాయి. ఒకే ఫ్రేమ్ లో ఇద్దరు స్టార్ హీరోలు కనిపిస్తే అంచనాలు ఆకాశన్నంటుతాయి. మల్టీస్టారర్ హవా కొనసాగినంతకాలం అదే రేంజ్ హైప్ క్రియేట్ అయింది. ఇక తండ్రీతనయులు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఇంకేస్థాయిలో అంచనాలుంటాయో చెప్పాల్సినల పనిలేదు.బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు షురూ చేయడం ఖాయమంటూ ఓ రేంజ్ లో మీడియా హీటెక్కిస్తుంది. పరిశ్రమ చరిత్రలోనే చిర స్థాయిగా నిలిచిపోయే చిత్రాలవుతాయని ప్రేక్షకాభిమానులు భావిస్తుంటారు. కానీ ఈ కాంబినేషన్స్ ఏవి బాక్సాఫీస్ వద్ద సరైన ఫలితాలు సాధించలేదని తెలుస్తోంది. నాటి-మేటి చిత్రాల విశేషాల గురించి ఓ లుక్ ఏస్తే ఆసక్తికర సంగతులే తెలుస్తున్నాయి.ఇటీవలే చిరంజీవి-రామ్ చరణ్ కాంబినేషన్ లో తెరకెక్కిన ఆచార్య ఇటీవల రిలీజ్ అయి ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. ఇద్దరు బిగ్ స్టార్లు ఉండటంతో రిలీజ్ కి ముందు ఇండస్ట్రీ రికార్డులు తిరగరాయడం ఖాయమంటూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కానీ కొన్ని కొన్ని వైఫల్యాలు సినిమాను ఆ స్థాయిక తీసుకెళ్లలేకపోయాయి. ఇక స్వర్గీయ నందమూరి తారకరామారావు- చిన్న కుమారుడు బాలకృష్ణ కలిసి చాలా హిట్ సినిమాల్లో నటించారు.ఎన్నో అంచనాలమధ్య రిలీజ్ అయిన అక్బర్ సలీం అనార్కలీ మాత్రం బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. ఆ తర్వాత వచ్చిన బ్రహ్మర్షి విశ్వామిత్ర కూడా ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇక అక్కినేని నాగేశ్వర రావు-నాగార్జున కాంబినేషన్ లో వచ్చిన రెండవ చిత్రం అగ్నిపుత్రుడు కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. అలాగే ఇదే కలయికలో వచ్చిన



ఇద్దరు ఇద్దరే కూడా అంచనాల్ని అందుకోలేక పోయింది.అలాగే సూపర్ స్టార్ కృష్ణ- మహేష్ లు కూడా చాలా సినిమాల్లో నటించారు. మహేష్ పూర్తి స్థాయి హీరోగా మారిన తర్వాత తండ్రీ-కుమారులిద్దరు వంశీలో నటించారు. ఈ సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత టక్కరి దొంగలో నటించారు. ఆ సినిమా కూడా నిరాశ పరిచింది. ఇక మంచు మోహన్ బాబు ఫ్యామిలీ నటులంతా కలిసి చేసిన సూర్యంగేమ్‌గాయత్రిఘుమ్మంది నాదం పాండవులు పాండవులు తుమ్మెద లాంటి సినిమాలు ఎలాంటి ఫలితాలు సాధించాయో తెలిసిందే.అలాగే ఆది-సాయికుమార్ నటించిన చుట్టాలబ్బాయి కూడా అదే వేవ్ లో వెళ్లిపోయింది. ఇంకా బ్రహ్మానందం- ఆయన తనయుడు గౌతమ్ కలిసి నటించిన పల్లకిలో పెళ్లికూతురు ది అదే పరిస్థితి. ఇంకా కృష్ణం రాజు- ప్రభాస్ నటించిన రెబల్ బిల్లారాధేశ్యామ్ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయి చతికిల పడినవే.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB SINCE 2001 — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com